# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 292 పేజీలు - 6 గురువారం 12 సెప్టెంబర్ 2024




**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు ప్రాధాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## సిఎం రేవంత్‌తో ఏపి డిప్యూటి సిఎం భేటీ



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:హైదరాబాద్ ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి తో బుధవారం హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు.వరదలు, తాజా రాజకీయ పరిస్థితులపై బేటీలో చర్చించి నట్టు సమాచారం.వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయనిధికిపవన్ రూ.కోటి విరాళాన్ని రేవంత్కు అందించారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణను

# రూపుదిద్దుదాం

- చెరువులు, కుంటలు, నాలాల కబ్జాదారులపై కఠిన చర్యలు
- నిరుద్యోగుల ఉపాధి కోసమే విదేశీ పెట్టుబడులు తెస్తున్నాం
- సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతాం : ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్లో సీఎం రేవంత్ ఉద్ఘాటన



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక పదార్థాలను విక్రయించేవారి వెన్నులో దడ పుట్టేలా ప్రతి పోలీసూ వ్యవహరించాలనీ, రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా రూపుదిద్దుదామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పోలీసులకు పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్సాగర్లోని ఆర్బీవీఆర్ పోలీసు అకాడమీలో నూత నంగా శిక్షణ పొందిన ఎస్సైల శిక్షణానంతర పరేడ్కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో

## హైడ్రా పేరుతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీస్తున్నారు: హరీశ్ రావు



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:హైడ్రా పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలోనే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ చచ్చిపోయింద న్నారు. కొద్దికాలంలోనే కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో తిరగ లేని పరిస్థితి ఏర్పడిం దన్నారు. అధికారంలోకి వచ్చారో లేదో అప్పుడే రూ.800 కోట్ల ఉపాధి నిధులను దారి మళ్లించారని ఆరోపించారు.ఈ తొమ్మిది నెలల్లో రెండు పెన్షన్లను ఎగ్గొట్టారన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పడకేసిందని, దీంతో చాలామంది రోగాల బారిన పడుతున్నారన్నారు. మెట్రో రైలు, ఫార్మా సిటీ అంశంలోనూ మాట మార్చినట్లు తెలిపా రు. రాష్ట్రంలో 50 శాతం రైతులకు మించి రుణమాఫీ జరగలేదన్నారు.

## తెలంగాణ, ఏపీలో వరద నష్టం పట్ల

# అమిత్ షాకు నివేదిక

### కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడి



తొలి అక్షరం/న్యూఢిల్లీ బ్యూరో,సెప్టెంబర్11: తెలంగాణ, ఏపీలో భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టంపై రూపొందించిన ప్రాథమిక నివేదికను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు అందజేసినట్టు కేంద్ర వ్యవ సాయ శాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ తెలిపారు.సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని బుధవారం ఆయన వెల్లడించారు. వర్షాలు, వరదలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో నీట మునిగిన ప్రాంతాలను శివరాజ్సింగ్ ఇటీవల పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్థానికంగా జరిగిన నష్టంపై రూపొం దించిన ఆ నివేదికను హోం మంత్రి అమిత్ షాను కలిసి అందజేశారు. త్వరలోనే కేంద్ర బృందాలు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి నష్టాన్ని అంచనా వేయనున్నాయని పేర్కొ న్నారు. మరోవైపు తెలంగాణలో వరద నష్టంపై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల బృందం గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి వివరించనుంది. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి భారీగా ఆర్థిక సాయం అందించాలని కోరనున్నట్టు సమాచారం.



## 'యాదాద్రి'లో 2025 మార్చి నాటికి

# విద్యుత్ ఉత్పత్తి

- డిసెంబర్ చివరి నాటికి మూడో యూనిట్ ప్రారంభం
- భూనిర్వాసితుల త్యాగం మరువలేనిది
- భూసేకరణ నిధులతోపాటు ఉద్యోగాలిస్తాం..
- యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులపై డిప్యూటీ సీఎం సమీక్ష
- భట్టిని అడ్డుకున్న భూనిర్వాసితులు

తొలి అక్షరం/మిర్యాలగూడ,సెప్టెంబర్11: వచ్చే మార్చి 31 నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి భట్టి నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఆయిల్ సింక్రనైజేషన్కు స్విచ్ ఆన్ చేశారు. అనంతరం పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం డిసెంబర్ చివరి నాటికి 3 యూనిట్ల ద్వారా 2400 మెగా యూనిట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 31 నాటికి అన్ని స్టేజీల్లో అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా నిర్ణయించినట్టు తెలిపారు. సివిల్ పనులతో పాటు బొగ్గు రవాణా వ్యయాన్ని

వివరాలు 2లో

## శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా మధుసూదనాచారి

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారిని గుర్తిస్తూ అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ నర్సింహాచార్యులు బుధవారం బులెటిన్ విడుదల చేశారు. ఈ ఏడాది జూలై 25న మండలిలో బీఆర్ఎస్ పక్ష నేతగా మధుసూదనాచారిని పార్టీ అధినేత కేసీఆర్ నియమించారు. ఆయనను ఎల్ఓపీ లీడర్ గా గుర్తించాలని సెక్రటరీకి లెటర్ ఇచ్చారు.



## హైకోర్టు ఆదేశాలు అమలు చేయండి:

## అసెంబ్లీ సెక్రటరీని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:పార్టీ ఫిరాయింపులు, అనర్హత పిటిషన్పై హైకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అనర్హత పిటిషన్లు స్పీకర్ ముందు ఉంచాలని అసెంబ్లీ సెక్రటరీకి హైకోర్టు ఆదేశించింది.నాలుగు వారాల్లో స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని హైకోర్టు కోరింది. నాలుగు వారాల్లో షెడ్యూల్ విడుదల చేయకపోతే పార్టీ ఫిరాయింపుల కేసును సుమోటోగా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది.ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ యాక్షన్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బుధవారం అసెంబ్లీ స్పీకర్ కార్యాలయానికి వెళ్లారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కెపి. వివేకానంద అసెంబ్లీ సెక్రటరీకి వినతి పత్రాన్ని అందజేశారు.



## 25వరకు కేజ్రీ కస్టడీ పొడిగింపు

తొలి అక్షరం/న్యూఢిల్లీ బ్యూరో,సెప్టెంబర్11: అవినీతి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని సెప్టెంబర్ 25 వరకు ఢిల్లీ కోర్టు బుధవారం పొడిగించింది. ఇదే కేసులో ఆప్ నాయకుడు దుర్గేష్ పాఠక్కు బెయిల్ మంజూరు చేస్తూ ప్రత్యేక న్యాయమూర్తి కేవేరీ బవేజా ఉత్తర్వులు జారీచేశారు. కేజ్రీవాల్, పాఠక్, ఇతరులపై సిబిఐ దాఖలు చేసిన చార్జిషీట్ను సెప్టెంబర్ 3న పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక న్యాయమూర్తి ఈ నెల 11న కోర్టులో హాజరుకావాలని పాఠక్ను ఆదేశించారు. దీంతో బుధవారం కోర్టులో హాజరైన పాఠక్కు న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు.



## గాంధీ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై దాడి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై దాడి జరిగింది. ఎమర్జెన్సీ వార్డులో మహిళా జూనియర్ డాక్టర్పై రోగి సహాయకుడు దాడికి పాల్పడ్డాడు.అప్రాన్ లాగి, దాడి చేయడంతో అతడి బారి నుంచి ఇతర సిబ్బంది డాక్టర్ను కాపాడారు. డాక్టర్పై దాడికి పాల్పడిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో స్పష్టంగా రికార్డు అయ్యాయి. పోలీసులు వెంటనే నిందితుడ్ని అదుపులోకి తీసుకుని చిలకలగూడ పోలీస్ స్టేషన్కు తరలించారు. జూనియర్ డాక్టర్లు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతోపాటు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. రోగి సహాయకుడు దాడికి పాల్పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## కేసీఆర్ కల సాకారమైంది: హరీశ్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మంజూరు చేసిన మరో నాలుగు మెడికల్ కాలేజీలకు కేంద్రం నుంచి అనుమతులు రావడం సంతోషకరమని హరీశ్ తెలిపారు.ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ కల సాకారమైందని అన్నారు. దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో 850 ప్రభుత్వ మెడికల్ సీట్లు మాత్రమే ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 4,090కి చేరిందని హరీష్ రావు వివరించారు.

## గచ్చిబౌలిలో రేవ్ పార్టీ భగ్నం

**- 18మంది యువతీయువకుల అరెస్ట్**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి పోలీస్స్టేషన్ పరిధిలోని ఓ గెస్ట్హౌస్లో రేవ్ పార్టీని మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు భగ్నం చేశారు. 18 మంది యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ప్రభుత్వ, సాఫ్ట్వేర్ ఉద్యోగులు, సినీరంగానికి చెందిన వారు ఉన్నారు. నిందితుల నుంచి గంజాయి ప్యాకెట్లు, ఇ-సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కోచింగ్ సెంటర్ల నిర్వహణలో మార్గదర్శకాలు

**- చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణలో విద్యా వ్యవస్థపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సమావేశమైంది. మంత్రులు శ్రీధర్బాబు, సీతక్క ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో తేవాల్సిన సంస్కరణలపై ఉపసం ఘం చర్చించింది. కోచింగ్ సెంటర్ల నిర్వహణలో పాటించాల్సిన మార్గదర్శకాలపై కూడా చర్చ జరిగింది. కేంద్ర మార్గదర్శకాలు రాష్ట్రంలో అమలు కావట్లేదని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు అమలు చేయాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని కోచింగ్ సెంటర్లలో కేంద్ర మార్గదర్శకాలను అమలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది.

## 'మేక్ ఇన్ తెలంగాణ'ను పెంపొందించాలి : మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:**రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలపేలా 'మేక్ ఇన్ తెలంగాణ' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు.దేశీయ మార్కెట్లో తెలంగాణ ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. బేగంపేటలో బుధవారం క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ వార్షిక సదస్సును ప్రారంభించి మాట్లాడారు. పరిమాణంపైనే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా తెలంగాణవైపు చూస్తుందన్నారు. కృత్రిమ మేధ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఛాప్టర్ చైర్మన్ బాలకృష్ణరావు, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

**తొలి అక్షరం/సిద్దిపేట, సెప్టెంబర్ 11:** అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా తొగుట మండల పరిధిలోని గల కాన్గల్ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దొమ్మాట స్వామి(35)అనే రైతు గత ఐదు సంవత్సరలుగా గ్రామానికి చెందిన పెద్దమాతర మల్లయ్య వద్ద మూడు ఎకరాల వ్యవసాయ పోలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. అయితే పంటలు సరిగా పండనందున అప్పులు ఎక్కువై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తి చెంది తను కౌలుకు చేస్తున్న వ్యవసాయ పొలం వద్ద వేప చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి భార్య దొమ్మాట లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ వి.రవికాంతారావు తెలిపారు. స్వామి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# డ్రగ్స్ రహిత తెలంగాణను రూపుదిద్దుదాం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సైల నుంచి ఆయన గౌరవ వందనాన్ని స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం పెరిగిపోవటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వాటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. వ్యసనాల బారిన పడుతున్న యువతను ఆకర్శించటానికి డ్రగ్స్ మాఫియా నిరంతరం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నదనీ, దీనికి కొత్తగా విధుల్లో చేరబోతున్న ఎస్సైలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. మరోవైపు, చెరువులు, కుంటలు, నాలాలను ఇష్టం వచ్చినట్టుగా ఆక్రమించుకున్న వారి కారణంగా హైదరాబాద్ నగరంలో వరదలతో పేద ప్రజలు విలవిలలాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరానికి మంచినీళ్లు అందించిన ఉస్మాన్సాగర్ పరివాహక ప్రాంతాలను కబ్జా చేసుకొని పలువురు పెద్దలు ఫాంహౌజ్లు, విల్లాలను నిర్మించారనీ, వాటి నుంచి ప్రవహించే దుర్గంధపు నీరు ఉస్మాన్సాగర్లోకి చేరి కలుషితమవుతున్నదనీ, ఈ దుర్మార్గపు చర్యలు చూస్తూ ఊరుకుందామా? అని ఆయన ప్రశ్నించారు. చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేసినవారు ఎంతటివారినైనా వదిలిపెట్టబోమనీ, వారి నిర్మాణాలను 'హైడ్రా' నిర్ధాక్షిణ్యంగా కూల్చివేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో జరిగిన నిర్మాణాలను క్రమబద్ధీకరించే ప్రశ్నే లేదని రేవంత్రెడ్డి హెచ్చరించారు. **'పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు'..** తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదేండ్లలో నిరుద్యోగులను అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదనీ, తాము అధికారంలోకి రాగానే 30 వేల మంది ఉద్యోగుల నియామకాలు జరిపినట్టు సీఎం తెలిపారు. గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జరిగిన లోపాలను సరిదిద్ది, ఈ విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేశామనీ, నిరుద్యోగ యువతలో విశ్వాసాన్ని పెంపొందిస్తూ ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా చేపడుతున్నామని ఆయన చెప్పారు. లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధిని కల్పించే లక్ష్యంతో విదేశీ పెట్టుబడులను తీసుకు వస్తున్నామన్నారు. రైతన్నలు, గీతన్నలు, నేతన్నల జీవితాల్లో కొత్త వెలుగులు నింపటానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నదని సీఎం చెప్పారు.గత 22 రోజుల్లోనే 22,22,680 మంది రైతుల రుణాలను రూ.18 వేల కోట్లు వెచ్చించి, తీర్చి వారి కండ్లల్లో వెలుగును చూశామని రేవంత్రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రైతుల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ఆయన చెప్పారు.'శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు భేష్'శాంతి భద్రతలను కాపాడటంతో పాటు ప్రజల అనేక సమస్యలను తీర్చటంలో పోలీసులు ముందంజలో ఉన్నారని ఆయన మెచ్చుకున్నారు. పోలీసులది కేవలం ఉద్యోగం కాదనీ, భావోద్వేగంతో కూడుకున్న ఆశయాలు వారికి ఉన్నాయని అన్నారు. ఉన్నత స్థాయిలో పోలీసు అధికారులు నిర్ణయించే పాలసీలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసి, ఫలితాలను సాధించే గురుతర బాధ్యత కింది స్థాయి పోలీసు అధికారులు, సిబ్బందికి ఉన్నదని ఆయన అన్నారు. కొత్తగా విధుల్లో చేరుతున్న ఎస్సైలపై తెలంగాణను మరింత సుభిక్షంగా తీర్చిదిద్దే బాధ్యత ఉన్నదని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకముందు, పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. మొత్తం 547 మంది ఎస్సైలు ఏడాది కాలంలో అన్ని రంగాల్లో శిక్షణ పొందారని అన్నారు. రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్.. కొత్తగా విధుల్లో చేరబోతున్న ఎస్సైలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# 'యాదాద్రి'లో 2025 మార్చి నాటికి విద్యుత్ ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించేందుకు రైల్వే పనులను సైతం వేగవంతం చేసేలా పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. ఇదే వేగంతో ప్రాజెక్టు పనులు పూర్తిచేసి యూనిట్ విద్యుత్తును రూ.6.35లకు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పూర్తయితే రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజలు ఎంతో విలువైన భూములను ఇచ్చి త్యాగం చేశారని, వారికి భూసేకరణ నిధులతోపాటు, ప్రాజెక్టులో తప్పనిసరిగా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వారిని గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని, ఆ కుటుంబాల్లో నిరుద్యోగులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. **సమయానికి పూర్తికానందున ఆర్థిక భారం...** 2015 జూన్ 8న శంకుస్థాపన జరిగిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రాజెక్టు పనులు 2017లో ప్రారంభం అయ్యాయని, 2020 అక్టోబర్ నాటికి 2 యూనిట్లు, 2021 నాటికి మూడు యూనిట్లు పూర్తి చేయాలని గత ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని భట్టి తెలిపారు. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలపై ఆర్థిక భారం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం పెరిగిందని, గత ప్రభుత్వం 50శాతం దేశీయ బొగ్గును, 50 శాతం విదేశీ బొగ్గును వాడాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా నూటికి నూరు శాతం దేశీయ బొగ్గును వాడటం వల్ల ఎన్జీటీ క్లియరెన్స్ రాలేదని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఎన్జీటీ క్లియరెన్స్ను తీసుకోవడంతోపాటు నిరంతరం అధికారులతో సమీక్షించడం, ప్రతిరోజూ ప్రాజెక్టు పనులపై పర్యవేక్షణ చేస్తున్నట్టు చెప్పారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వైటీపీఎస్తోపాటు పులిచింతల ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆదేశించిన ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వైటీపీఎస్లో చిన్న చిన్న సబ్ కాంట్రాక్టర్లుకు పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్స్, సబ్స్టేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ను త్వరితగతిన పూర్తిచేయాలని తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ డిసెంబర్ నాటికి మూడు యూనిట్లు, మార్చి 2025 నాటికి అన్ని యూనిట్లు పూర్తి చేసి విద్యుత్ను అందించనున్నట్టు చెప్పారు. భూములు ఇచ్చిన వారికి జాబితా రూపొందించి వారికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్కు సూచించారు. **పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల పురోగతిపై సమీక్ష...** ప్రాజెక్టు పనుల పురోగతిపై జరిగిన సమీక్షలో రాష్ట్ర ఎనర్జీ సెక్రెటరీ, చైర్మెన్ టీజీ జెన్కో ఎండీ రోనాల్డ్ రోస్ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ అన్ని యూనిట్ల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్ వన్, స్టేజి 2లోని అన్ని యూనిట్లనూ నిర్దేశించిన సమయం ప్రకారం పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాంట్ పూర్తయ్యేనాటికి ఆర్ అండ్ బీ రోడ్డును కూడా పూర్తి చేయాలని, ఈ విషయమై మంత్రితో సమన్వయం చేసుకొని తక్షణమే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రాజెక్టు పూర్తయ్యేనాటికి రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని, అంతేకాక భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ప్రాజెక్టు డైరెక్టర్లు సచ్చిదానంద, అజరు, చీఫ్ ఇంజినీర్ సమ్మయ్య, పీవీ శ్రీనివాస్, జి.శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. **భూనిర్వాసితుల నిరసన..** యాదాద్రి పవర్ప్లాంట్ను సందర్శించేందుకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముందు భూనిర్వాసితులు నిరసన తెలిపారు. 2018 నుంచి ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం, భూపాలపల్లి, పాల్వంచ ప్రాజెక్టుల నుంచి 600 మంది సిబ్బందిని తీసుకొచ్చి ఇక్కడ పని చేయించుకుంటున్నారని, మాకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారికి ఉపాది కల్పించడం సరైంది కాదని కపూర్తండా, మొద్దులకుంటతండా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు కోల్పోయి.. ఉపాధి లేక 178 కుటుంబాలు వలస వెళ్లాయని తెలిపారు. స్పందించిన భట్టివిక్రమార్క నెల రోజుల్లో ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన మీరు దేవుళ్లు లాంటివారని, మీ త్యాగం మేము మరువబోమని, ఎవరికీ అన్యాయం చేయబోమని చెప్పారు.

## భద్రాచలం వద్ద వరద ఉద్ధృతి... అప్రమత్తంగా ఉండాలి: మంత్రి తుమ్మల

**తొలి అక్షరం/భద్రాచలం,సెప్టెంబర్11:** భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం వరద ఉద్ధృతిని పరిశీలించారు.విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీరు బయటకు తోడే ప్రక్రియ, గోదావరి కరకట్ట వద్ద వరద ఉద్ధృతి, కొత్త కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నీటి పారుదల, పంచాయతీ, ఆర్అండ్బీ, అగ్రికల్చర్, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. వరదల కారణంగా ఎదురయ్యే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు తుమ్మల సూచించారు. కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేయాలని ఆయన ఆదేశించారు. గోదావరిలో నీటి ప్రవాహం 50 అడుగులు దాటి ప్రవహిస్తున్నందున ఎప్పటికప్పుడు వరద ఉద్ధృతిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు నిరసనగా రేపు బీజేపీ రాష్ట్రవ్యాప్త ధర్నాలకు పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:**రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ..వాషింగ్టన్ డీసీలోని జార్జ్ టౌన్ యూనివర్సిటీలో జరిగిన ఓ ముఖాముఖి సమావేశంలో మాట్లాడుతూ.. 'భారతదేశం న్యాయమైన దేశంగా మారినపుడే రిజర్వేషన్ల తొలగింపు గురించి ఆలోచించాలి, ప్రస్తుతం భారతదేశంలో న్యాయం లేదు..' అంటూ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారాన్ని రేపాయి. రాహుల్ విదేశీ పర్యటన లకు వెళ్ళినప్పుడల్లా భారత్ ను అవమానించేలా మాట్లాడుతున్నాడాని, అది ఎంత మాత్రం మంచిది కాదని పలువురు బీజేపీ అగ్ర నేతలు రాహుల్ వ్యాఖ్యల ను తప్పు పట్టారు. రాహుల్ వ్యాఖ్యలపై నిరసనగా రాష్ట్ర బీజేపీ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చారు ఆ పార్టీ నాయకులు. ప్రతి గ్రామంలో బీజేపీ కార్యకర్తలందరూ ఈ నిరసనల్లో పాల్గొనాలని పేర్కొన్నారు.

# ఆసుపత్రుల్లో మందుల కొరత

**- వ్యాధులు విజృంభిస్తున్నా చలనం లేదు**

**- మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్**

**తొలి అక్షరం/నల్గొండ,సెప్టెంబర్11:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరతతో పాటు సిబ్బంది సమస్యలు బాగా ఉన్నాయని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపడం లేదని అన్నారు. బుధవారం నల్గొండ బీజేపీ కార్యాలయంలో జరిగిన సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. వరుస వర్షాలతో వైరల్ ఫీవర్స్ వ్యాపిస్తున్నాయని.. గ్రామాలకు వైరస్ పాకుతోందన్నారు. రోగులతో ప్రైవేట్ ఆసుపత్రులు కిటకిట లాడుతున్నాయన్నారు. నిరంతరాయంగా వైద్య సిబ్బంది పని చేస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం ఏర్పడుతుందని తెలిపారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో కిట్స్ కొరత ఉందన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెడికల్ కళాశాలల్లో టీచింగ్ స్టాఫ్ పూర్తిగా లేరన్నారు. మెడికల్ కాలేజ్ టీచింగ్ హాస్పిటల్స్లో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యంలో కట్టడాలు కూలగొట్టడానికి ఓ పద్ధతి ఉంటుందన్నారు. అన్ని రంగాల్లో ఇచ్చిన హామీలపై అతి తక్కువ కాలంలో విఫలమైన ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. కేసీఆర్ అహంకారం గురించి తెలుసుకోవడానికి ఆరేళ్ళు పట్టిందన్నారు. కాంట్రాక్టర్లకు మూడేళ్లుగా బిల్లులు ఇవ్వడం లేదని.... పైరవీలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు.



## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**- ఎస్సీ కాలనీలో సుమారు 15 మందికి నిత్యవసర వస్తువులు**



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్11:** మండల కేంద్రం లో బుధవారం ఎస్సీ కాలనీలో కొంతమందికి వరద బాధితులకు నిత్యవసర సరుకులు జాటోత్ రమేష్ సురేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ గ్రామములోని వరద బాధితులకు వారి వంతు సహాయంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. సుమారు 15 మందికి ఎస్సీ కాలనీలో బియ్యం పప్పు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశామని వారు తెలిపారు వారి వెంట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కరుదుల రామకృష్ణ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షులు జున్ను కనుకయ్య



**తొలి అక్షరం/పర్వతగిరి సెప్టెంబర్11:** పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడిని నెలకొల్పి నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదానానికి శ్రీ కారింగుల నర్సయ్య దాతగా సహకారం అందించగా కమిటీ సభ్యులు గోదారి రాకేష్ గోదారి విజయ్, గోదారి అనిల్ వడ్లకొండ ప్రసాద్, గోపరాజు హరీష్ గోదారి అజయ్, మేరుగు మణి గోదారి వీరన్న గోదారి నర్సయ్య కొల్లూరి రవి గోపరాజు సారయ్య గోదారి శ్రీనివాస్ గోపరాజు సంపత్ కారింగుల కిషన్ మేరుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో ఆర్డిఎఫ్ విద్యార్థుల ప్రతిభ





**తొలి అక్షరం/పర్వతగిరి సెప్టెంబర్11:** హనుమకొండ జెఎన్ఎస్ స్టేడియంలో మంగళవారం జరిగిన వరంగల్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పలువురు ఆర్డిఎఫ్ రోళ్ళకల్ స్కూలు క్రీడాకారులు బహుమతులు సాధించారు. బాలికల అండర్ 12 విభాగంలో ఏడవ తరగతికీ చెందిన ఎస్.కె హైమన్ లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ మరియు రన్నింగ్ లో సిల్వర్ మెడల్ సాధించాడు. పలువురు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరిచారు. వీరందరినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాషబోయిన రాములు అభినందించారు. ఈ సమావేశం లో అసిస్టెంట్ హెడ్మాస్టర్ ఈ రమేష్, ఇంచార్జ్ బాలరాజు, పిఈటి లు సురేష్, సునీల్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రేపు కొత్తగూడెం నియోజకవర్గంలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్11:** జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం కొత్తగూడెం నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఉదయం 10:30గంటలకు దంతెలబోరు చేరుకుంటారు. ఆ తర్వాత జగన్నాదపురం లో పర్యటించి.. పాల్వంచలో వినాయక మండపాల్లో, పెనగడప లో మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం చేస్తారు. రాంపురం తో పాటు పలు చోట్ల కాంగ్రెస్ నాయకుల ఇళ్లకు వెళ్లి కలుస్తారు. పరామర్శలు నిర్వహిస్తారు.



## మాజీ కౌన్సిలర్ బోడ రెడ్డి లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**- అన్నదాన కార్యక్రమానికి హాజరైన గుడిపూడి నవీన్ రావు**



**తొలి అక్షరం/ మరిపెడ, సెప్టెంబర్11:** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో 5వ వార్డు బోడ అమృతండ లో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజీ కౌన్సిలర్ బోడ రెడ్డి లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు మహబూబాద్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట 5వ వార్డు కౌన్సిలర్ పనుగోతు వెంకన్న, బిఆర్ఎస్ మండల నాయకులు వస్రం పోసా రాము, బోడ శ్రీను, భాస్కర్, చరణ్, సాయి, హరీష్, దేవలాల్, దిలీప్, భద్రం, రాజా, బాణోత్ సంతోష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో హంస రెడ్డి పూజలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్11:** వినాయక చవితి నవరా త్రుల్లో భాగంగా ఐదవ రోజు బుధవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో వినాయక మండపం వద్ద మేల్ ఫిమేల్ ఆర్గనైజర్ ఆశ వర్కర్ హంస రెడ్డి విజయ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాల ను స్వామివారికి భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా హంస రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో చెడును ప్రారదో లి మంచిని ప్రసాదించమని అదేవిధంగా ప్రకృతి వైపరీ త్యాలు నుండి కాపాడమని దేవుడిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి సోమేశ్ చారి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సుధాకర్, హంస రెడ్డి, తాడూరి కార్తీక్, యాకయ్య సన్నాఫ్ ఎలుమయ్య, రాజు, శీను, యాకయ్య, శ్రీకాంత్, భరత్ భరత్, జైపాల్ రెడ్డి, మహేష్, శేఖర్, వెంకట మల్లు, సత్తయ్య, మల్లయ్య తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# స్థానికం వచ్చే ఏడాదే...

**- బీసీ గణనకు మూడు నెలల గడువు కోరిన ప్రభుత్వం**

**- స్థానిక సంస్థలు ఎన్నికలు ఈ యేడాది లేనట్లే...**

**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్11:** ఎన్నికల నిర్వహణకు కీలకమైన బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయడానికి రాష్ట్ర ప్రభు త్వం హైకోర్టును మూడు నెలల సమయం అడిగింది. దీంతో ఈ యేడాది స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లేనని స్పష్టమైంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో సాధ్యం కావని 'నమస్తే తెలంగాణ' ఈనెల 2వ తేదీన కథనం ప్రచురించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ట్రిపుల్ టెస్ట్ ద్వారా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాలని సుప్రీంకోర్టు గతంలోనే తీర్పు ఇచ్చింది. దీని కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ బాధ్యతను బీసీ కమిషన్‌కే అప్పగించింది. అయితే ఈ కమిషన్ గడువు ముగియడంతో కొత్త కమిషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ సుప్రీంకోర్టు తీర్పుపై అధ్యయనం చేసి, అవగాహనకు వచ్చి తదుపరి కార్యాచరణను ఖరారు చేయాల్సి ఉంది. ఈ తతంగమంతా పూర్తి చేయడానికి కనీసం 3 నెలల సమయం పడుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఇదే విషయాన్ని హైకోర్టుకు తెలిపినట్టు బీసీ సంఘాల నేతలు చెప్తున్నారు. మధ్యలో ఎలాంటి అటంకాలు లేకుండా, వరదలు, విపత్తులు, అనుకొని సంఘటనలు ఏమైనా జరిగితే ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. **42 శాతం సాధ్యమయ్యేనా?:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల సమయంలో జూన్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు అంటూ ప్రకటన చేశారు. అప్పట్లోనే దీనిపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. కేవలం కాంగ్రెస్ క్యాడర్‌లో ఆశలు కల్పించడానికి, వారు ఆ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయించడం కోసమే అలాంటి ప్రకటనలు చేశారని విశ్లేషకులు అంచనా వేశారు. అదిగో ఎన్నికలు, ఇదిగో ఎన్నికలు అంటూ ప్రకటనలు చేస్తూ, లీకులు ఇచ్చారని పార్టీలు విమర్శించాయి. ఎన్నికల పూర్తి ప్రక్రియను ప్రభుత్వం ఇంతవరకు ప్రారంభించలేదు. కీలకమైన బీసీ రిజర్వేషన్లపై ఇంకా స్పష్టమైన వైఖరిని ప్రభుత్వం తీసుకోలేదని బీసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై సీఎం రేవంత్ చేతులు ఎత్తేశారని విమర్శిస్తున్నాయి. బీసీలకు 24 శాతం కంటే ఎక్కువగా రిజర్వేషన్లు ఇచ్చే పరిస్థితి లేదని, మిగిలిన 18 శాతాన్ని రాజకీయ పార్టీలుగా టిక్కెట్లు ఇద్దామంటూ కొత్త ప్రతిపాదనను తీసుకవచ్చారని మండిపడుతున్నాయి. జనరల్ సీట్లలో బీసీలకు టిక్కెట్లు ఇచ్చినా ఇతర పార్టీలు ఓసీ అభ్యర్థులను నిలిపితే బీసీల గెలుపు అవకాశాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## నిరుపేద కుటుంబం పట్ల దాతృత్వం చూపిన రంజిత్ రెడ్డి

**- మృతుని కుటుంబానికి 5 వేలు ఆర్థిక సాయం**

**తొలి అక్షరం/నెల్లికుదురు, సెప్టెంబర్11:** ఎవరికి ఎ ఆపద వచ్చిన నేను ఉన్నానంటూ ఆపద వచ్చినా సమయంలో తనవంతు సహాయం చేయడంలో ఎన్నటికీ మరిచి పోరు ఆ గ్రామ మండల ప్రజలు ఆయనే జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అగ్రామ మాజీ సర్పంచ్ కాసం విజయ కుమారుడు కాసం రంజిత్ రెడ్డి .బుధవారం నెల్లికుదురు మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన రామన్న గూడెం గ్రామానికి చెందిన గుండేపాక ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగిం ది. ఇట్టి విషయం తెలుసుకొని గ్రామానికి చెందిన తన మిత్రుడు గ్రామా పంచాయతీ సిబ్బంది బొల్లం ఎల్లయ్య ద్వారా మరణించిన గుండెపాక ఉప్పలయ్య కుటుంబానికి నేనున్నానని క్షయ పాత్ర వహించి పేదవాడికి తన వంతు సహాయంగా ఐదువేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేసి తన దాతృత్వని చూపించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రంజిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియ జేశారు.



## డాక్టర్ పాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ





**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్11:** మరిపెడ మండలం సీతారాం తండాలో కొద్దిరోజుల క్రింద వచ్చిన వర్షాల కారణంగా సర్వస్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న తండా వాసులకు చేదోడు వాదోడుగా నిలవడానికి వారికి ఎంతో కొంత సహాయం చేయడానికి ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్ విశ్వనాథం నీళ్లు ముంచెత్తి ఆస్తి నష్టం పంట నష్టం జరిగిన వరద బాధితుల కొరకు ఒక నెల సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండా ప్రజలందరికీ మనోధైర్యం చెబుతూ గవర్నమెంట్ కూడా ఈ సంఘటనపై వెంటనే స్పందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు వారికి ఏదైతే ఇస్తానన్న పదివేల రూపాయలను వెంటనే వారికి ఇవ్వాలని వారి అకౌంట్లో తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు అలాగే కుల మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రావాలి అన్నారు స్వచ్ఛంద సంస్థలని కూడా ఇలాంటి ఆపత్కాలంలో పాలు పంచుకోని ప్రజలకు సహాయం చేయాలి అని కోరారు మతాలను మించిన మానవత్వం ప్రతి మనిషిలో ఉండాలి అన్నారు. పాల్గొన్న పాస్టర్స్ ప్రేమ స్వరూపి మినిస్ట్రీ టీమ్ మెంబర్స్ మరిపెడ మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ ఎస్ దావీదు దేవ సహాయం డి.రాజేష్ వి మిఖాయిల్ కే ఉపేందర్ పి వినయ్ కుమార్ టి కిరణ్ బాబు డి ప్రసాద్ జేమ్స్ బోయాజ్ ప్రభుదాస్ మధు ప్రవీణ్ కుమార్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అన్నం నీళ్లు దానం చేసి మానవత్వం చాటుకున్న వీరభద్ర దంపతులు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్11:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వరద



ప్రహం తో ఉప్పంగడం వలన మండలంలోని రాకాసి తండా పూర్తిగా కొట్టుకపోవటంతో పరిసర ప్రాంతాలు మొత్తం మునిగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రాకాసి తండా ప్రజలకు నేనున్నానంటూ అన్నదానం, నీళ్ల దానం చేసి కొంతమంది ప్రజలను ఆదుకున్నారు. రాకాసి తండా ప్రజలకు బుధవారం పిండిప్రోలు వీర కాశీపట్నం గ్రామానికి చెందిన శివాలయం ధర్మకర్త మడి కంటి వీరభద్ర స్వామి మడిక మడి కంటి సుగుణమ్మ దంపతులు వీర కాశీపట్నం శివాలయం గురుస్వామి మడికంటి శంకర్ స్వామి నాగమణి దంపతులు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో నాలుగు వందల మందికి అన్నం తయారుచేసి నీళ్ల బాటిల్లు ఏర్పాటు చేసి స్వయంగా ఆ పరిసర ప్రాంతాల ప్రజల్లోకి వెళ్లి పంచి పెట్టడం జరిగినది. అందుకు స్పందించిన రాకాసి తండా ప్రాంత ప్రజలు పిండిప్రోలు వీర కాశీపట్నం శివాలయం ధర్మకర్త మడికంటి వీరభద్ర స్వామి మడి కంటి సుగుణమ్మ వీర కాశీపట్నం శివాలయం గురు స్వామి మణికంఠ శంకర్ మడికంటి నాగమణికి కృతజ్ఞతలు తెలిపినారు. గత పది రోజులుగా ఇబ్బంది పడుతున్న అక్కడివారికి పిండిప్రోలు గ్రామానికి చెందిన శివాలయం ధర్మకర్త మడి కంటి వీరభద్ర స్వామి మడి కంటి సుగుణమ్మ దంపతులు వీర కాశీపట్నం శివాలయం గురు స్వామి మడి కంటి శంకర్ నాగమణి దంపతులు నాలుగు వందల మందికి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎంపీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు అనూష, అఖిల్ రెడ్డి, రమేష్, జూనియర్ అసిస్టెంట్ షేక్ అజీజ్ రామనబోయిన రవి పిట్టల పాపారావు పంజా సైదులు మెట్టు శ్రీను రామిండ్ల సుందరయ్య, చామకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ద

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన గీతాంజలి విద్యార్థులు

**- అభినందించిన పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు**





**తొలి అక్షరం/ నర్సంపేట, సెప్టెంబర్11:** హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో మంగళవారం జిల్లాస్థాయి అథ్లెటెక్స్ పోటీలు జరిగాయి. అండర్ 8,10,12,14, 16,18,20 సంవత్సరాల బాల బాలికల విభాగాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో గీతాంజ లి డిజి స్కూల్ విద్యారులు అండర్ 14విభాగంలో బి.శ్వేత 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానం జావలిన్ త్రోలో ప్రథమస్థానం, లాంగ్ జంప్ లో మూడవ స్థానం కైవసం చేసుకొంది. అలాగే జి.అశ్విత తేజ జావలిన్ త్రోలో గెలిచి ద్వితీయ స్థానం పొందింది. ఈ పోటీలల్లో సుమారు 700 మంది కీడాకారులు పాల్గొన్నారని అసోసియేషన్ కార్యదర్శి యుగేందర్ రెడ్డి తెలిపారు. అత్యంత ప్రతిభ కనబరిచిన 30మంది క్రీడాకారులను ఈ నెల 19,20 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించే సౌత్ జోన్ పోటీలకు ఎంపిక చేసుకుంటారని తెలిపారు. స్టేట్ సెక్రటరీ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ గీతాంజలి విద్యార్థులు అందుకున్నారని చెర్మన్ వేములపల్లి సుబ్బారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్, పిఇటి వంగల వసుంధర, అజయ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం: వ్యవసాయ అధికారి వినయ్ కుమార్

**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్11:** నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేనా కృషి



చేస్తామని వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తోట సురేష్ తో కలిసి ఆయన పర్యటించి పలువు రైతుల వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలపై సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తోట సురేష్, మల్లయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజ్ఞేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం


**- అన్నదాన కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎస్సై సురేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్11:**మండల కేంద్రంలో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి దాతల సహకారంతో సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికిముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై సురేష్ హాజరై అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం ఎస్సై మాట్లాడుతూ భక్త బృందం వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం నాకు చాలా ఆనందంగా ఉన్నదని ఆయన అన్నారు అనంతరం శ్రీ విజ్ఞేశ్వర భక్త బృందం అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ..బుధవారం మండల కేంద్రంలో చౌరస్తాలో విజ్ఞేశ్వర మండపంలో సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు భక్తుల సహకారంతో ఇచ్చిన కూరగాయలు నిత్యసర వస్తువులు దాతలు ఇవ్వడంతో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు.ప్రతి సంవత్సరం మండల కేంద్రంలో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కె.జగదీశ్వర్,అల్వాల శ్రీనివాస్,మాజీ దేవస్థానం చైర్మన్ రమేష్ బాబు,దయాకర్ రెడ్డి,ఎండి నహీంభాష,కే,రమేష్,అభినయ్,సిహెచ్ కే కిరణ్,బి సోమేశ్వర రావు,శ్రీను,యాకయ్య,మొగలగాని యాదగిరి పాటుతదితరులు పాల్గొన్నారు.మండలం కేంద్రంలోని మారుతి నగర్ లో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని పడమటి గూడెం తోపాటు వివిధ గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్11:** జాతీయ రాష్ట్రీ మరియు జిల్లాల నుండి ఉన్నత అధికారులకు 341, 342 ఆర్టికల్స్ యధావిధిగా కొనసాగించాలని ఎస్సీ వర్గీకరణ పై పునరు



పరిశీలించాలని కోరుతూ మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వినతి పాత్రం ఇవ్వటం జరిగింది అనంతరం మాల మహానాడు ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రయ్య మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును పునర్ పరిశీలించవలసిందిగా కోరుతూ ఢిల్లీలో ఈరోజు జరిగే జంతర్ మంతర్ వద్ద భారీ బహిరంగ సభకు మద్దతు తెలియజేస్తూన్నమని అన్నారు ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేయగలరని గుంతటి వీరభద్రయ్య విజ్ఞప్తి చేశారు రిటైర్డ్ ఆర్డీవో గులగట్టు ఎల్లయ్య మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తులే రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ తీర్పులీయటం బాధాకరమని ఈ దేశంలో పేదలకు న్యాయం జరగె అవకాశం లేదన్నారు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ మాట్లాడుతూ గతంలో జడ్జిస్ కమిషన్ 341 ఆర్టికల్ పై అలాగే ఎస్సీ వర్గీకరణ చల్లనేరదు అని అనేక తీర్పులు వచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు దామల సత్యం మాట్లాడుతూ ఈరోజు జరిగే జాతీయ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగే భారీ బహిరంగ సభ ఖమ్మం జిల్లా మాల మహానాడు నుండి మద్దతు తెలియజేస్తున్నాం అన్నారు మాల మహనాడు ఖమ్మం జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించే కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల నుండి మాల మహానాడు ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వటం జరుగుతుందన్నారు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును కొనరు పరిశీలించి, తీర్పునే వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేసినారు మాల మహానాడు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొరివి భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ లింగాల రవికుమార్ బండ్ల జ్యోతి గొట్టేముక్కల శ్రీను కందుల పాపయ్య లతోపాటు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**- బన్నీ బంజారా యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ధారావత్ బాలు నాయక్**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్11:** తిరుమలయపాలెం మండలంలోని పైనంపల్లి గ్రామం లో దారావత్ రాజు కుమారుడు దారావత్ నరేష్ ఏర్పాటుచేసిన గణేశుని ఉత్సవాల సందర్భంగా బుధవారం బన్నీ బంజారా యూత్ ఆఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి జర్పుల వెంకన్న సుజాత దంపతులు వారి కుమారులు జర్పుల నవీన్ జర్పుల ప్రవీణ్ మరియు బన్నీ బంజారా యూత్ ఆఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ధరావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పైన పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చేసినటువంటి స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బన్నీ బంజారా యూత్ ఆఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దారావత్ బాలునాయక్ వైస్ ప్రెసిడెంట్ వాంకుడోత్ ప్రసాద్ నాయక్ కోశాధికారి వాంకుడోత్ నగేష్ నాయక్ జాయింట్ సెక్రెటరీ నాగులు నాయక్ బన్నీ బంజారా యూత్ సభ్యులు రవీందర్ నగేష్ గణేష్ వంశీ జాను నాయక్ సురేష్ ఠాకూర్ రాకేష్ ప్రవీణ్ హరి హుస్సేన్ తిరుపతి బాబురావు రవి, జయరాం శ్రీకాంత్ అశోక్ కైట్స్ అకాడమీ చైర్మన్ వాంకుడోత్ తిరుపతి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# పర్వతగిరి మాజీ తహసీల్దార్ కొమి పై కేసు నమోదు



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్11:** అక్రమ భూ పట్టా చేసిన తహసీల్దార్పై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్ తెలిపారు. వ్యక్తి బతికి ఉండగానే చనిపోయినట్లుగా చిత్రీకరించి తన పేరు పై ఉన్న భూమిని వేరే వాళ్ల పేరుపై పట్టా మార్పిడి చేశారని వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్య అనే వ్యక్తి అధికారులకు ఫిర్యాదు చేశారు.పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు సర్వే నెం. 185/7/1 లో ఎకరం 25 గుంటల వ్యవసాయ భూమి ఉందని, గతంలో తీసుకున్న క్రాఫ్ లోన్ కు సంబంధించి రుణమాఫీ కాలేదని, ఇటీవల ప్రధాని మోడీ ప్రకటించిన రైతులకు పీఎం కిసాన్ యోజన పథకం డబ్బులు రాలేదని స్థానిక బ్యాంకు అధికారులను, వ్యవసాయ అధికారులను సంప్రదించాడు.దాంతో వారు నీ పేరు పైన భూమి లేదని తెలిపారు.మీ భూమిని ఎవరికో అమ్ముకున్నారని, బ్యాంకులో తీసుకున్న క్రాప్ లోన్ డబ్బులు కట్టాల్సిందని బ్యాంకు అధికారులు వెల్లడించారు. వేరే వారికి పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయని వ్యవసాయ అధికారులు తెలపడంతో ఖంగుతిన్న రైతు రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి ఆర్టీఐ చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని మీడియా ముందు తన గోడు వెళ్లబోసుకున్నాడు. రైతు బతికి ఉండగానే చనిపోయినట్లు ధ్రువీకరణ చేసిన తహసీల్దార్ తో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో అజ్మీరా కోమి పర్వతగిరి తహసీల్దార్గా పనిచేశారు. ఈ క్రమంలో వడ్ల కొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు చెందిన ఎకరం 25 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన తన బంధువు ఎర్రం దూడయ్యకు అక్రమ పట్టాచేశారు. తాను బతికుండగానే చనిపోయినట్లు ధ్రువీకరించి, పట్టా చేసినందుకు అప్పటి తహసీల్దార్ కోమితో పాటు ఎర్రం దూడయ్య, సహకరించిన గ్రామస్తులు వెంకటేశ్వర్లు, రాజు, హప్సర్ పాషలపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

# ఫలించిన జాజుల శ్రీనన్న పోరాటం

**- కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం -**

**హర్షం వ్యక్తం చేసిన స్థానిక బీసీ సంక్షేమ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్**



**తొలి అక్షరం/నర్సంపేట,సెప్టెంబర్11:** బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటం ఫలించిందని మంగళవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుకు బుధవారం నర్సంపేట పట్టణంలోని జ్యోతిభాపూలే ప్రాంగణం వద్ద మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించి హైకోర్టుకు ప్రభుత్వం వివరణ ఇచ్చిందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన పూర్తి చేసేందుకు 2 నుండి 3 నెలల సమయం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కోర్టును వివరణ కోరినట్లు సీజే అలోక్ ఆరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్‌కు తెలంగాణ అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారని తదుపరి తీర్పును మూడు నెలలకు వాయిదా వేసిందని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిటిషన్ లో బీసీల గణన పూర్తయ్యే వరకు తెలంగాణలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచుల ఎన్నికలు నిర్వహించ వద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయకుండా స్టేట్ ఈసీకి ఆదేశాలు ఇవ్వాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరడం జరిగిందని ఇట్టి పిటిషన్ ను విచారించిన కోర్టు మూడు నెలలకు వాయిదా వేసిందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఇచ్చిన మూడు నెలల గడువులో బీసీ గణన పూర్తి చేయాలని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్ చారి, చెన్నూరి రవి ముదిరాజ్, మరుపల వీరస్వామి కురుమ, బేతి భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గాండ్ల శ్రీనివాస్, కొలిపాక సుధాకర్, సంకటి శ్రీనివాస్ గౌడ్, ఆవుల పృథ్వీరాజ్, మఠ్రి క్రాంతి కుమార్, నీల సుధాకర్, కీర్తి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళిక రూపొందించండి

- కేంద్రం నుంచి నిధులొచ్చేలా కృషి చేస్తా
- కలెక్టర్‌తో భేటీలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తరపున విరాళ చెక్కు అందజేత
- కొత్త రైల్వే లైన్ల మ్యాప్ పరిశీలన.. పలు అంశాలపై సూచనలు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్11:** ఇటీవల పాలేరు,ఆకేరు,మున్నేరు వరదల ప్రభావానికి గురైన లోతట్టు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో భేటీ అయి సుదీర్ఘంగా చర్చించారు.హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (రామంతపూర్) వైస్ చైర్మన్ కూడా అయిన ఎంపీ ఆ ప్రఖ్యాత పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది వేతన విరాళ చెక్కును కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ..వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని అన్నారు.మౌలిక వసతుల కల్పనకు, ఇతర అభివృద్ధి పనుల నిర్వహణకు అంచనాల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇళ్లతో పాటు రైతుల వ్యవసాయ భూములకు కూడా నష్టం వాటిల్లిందని.. దీనిపై గణాంకాలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బాధితులకు పలు రకాలుగా అండగా నిలిచిందని, తాను కేంద్రం నుంచి కూడా నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.కేంద్రియ విద్యాలయం, పాఠశాలల గురించి ఆరా...తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్రియ విద్యాలయం, ఏకలవ్య పాఠశాలల్లో పరిస్థితి పై ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఆరా తీశారు. ఇటీవల వరదల ప్రభావం ఏమైనా పడిందా..? అంటూ వివరాలు తెలుసుకున్నారు. ఈ విద్యాలయాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పిద్దామన్నారు. అలాగే..కొత్త రైల్వే లైన్ కు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# బంధం పల్లి వరద బాధితులకు బిజెపి ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు బియ్యం పంపిణీ

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్11:** గత ఐదు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని బీరోలు పెద్ద చెరువుకు గండ్లు పడటంతో చెరువుకు దిగువన ఉన్న బంధం పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ మొత్తం ముంపుకు గురై గురై వరద ల్లో బందపల్లి గ్రామ ప్రజలు కట్టుబట్టలతో ఇళ్లలో నుండి ప్రాణాలు రక్షించుకోగా ఇండ్లలో వస్తువులు దాన్యం మొత్తం కూడా నీళ్లలో మునిగిపోవడంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారి సొంత ఖర్చులతో నూతన వస్త్రాలను అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ రావు జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్ల శ్రీను బిక్షం మధు రాములు పాల్గొన్నారు

# బొల్లికొండ రమణమ్మకు నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ

**- డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులకు పరామర్శ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్11:** ప్రముఖ వైద్యులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాతృమూర్తి బొల్లికొండ రమణమ్మ మృతిచెందగా.. ఆమె మృతదేహం వద్ద ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నివాళు లర్పించారు. బుధవారం నగరంలోని శ్రీదేవి నర్సింగ్ హోంకు వెళ్లి.. డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస రావు, డాక్టర్ శ్రీదేవి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమణమ్మ మరణం బాధాకరమని..ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, డాక్టర్ వై. రవీంద్రనాథ్, రవిమారుత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి అండగా నిలిచి, ఆర్థిక భరోసా కల్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 11:** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. నిరుపేద విద్యార్థిని చదువుకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు. చిల్పూర్ మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన ఇట్టబోయిన రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తన కూతురు అమూల్య కాలేజి ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారబోయిన ఎల్లయ్య, బుచ్చి రాములు, కాంగ్రెస్ నాయకులు పులికాసి రాజయ్య, జక్కుల వీరయ్య, కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంకొండ సినిమాలో సంయుక్త




టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. వీటిలో బిఎస్ఎస్12ను ఈ ఏడాది జులైలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీని మహేశ్ చందు నిర్మిస్తున్నారు. ఈ సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సంయుక్తా మీనన్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆమెకు పాత్రకు సంబంధించిన స్టైలిష్, ట్రెండీ లుక్ విడుదల చేశారు. సంయుక్తా మీనన్ ఇందులో సమీర పాత్రలో నటిస్తున్నట్టు పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే టీం క్లారిటీ రానుంది. ఈ మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నాడు. దాశరథి శివేంద్ర సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. సంయుక్తామీనన్ శర్వానంద్ 37లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. దియా లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.

# జై హనుమాన్ కోసం భారీగా కసరత్తు


### - దర్శకుడు ప్రశాంత్ వర్మ వెల్లడి



ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు ప్రశాంత్‌వర్మ సినిమాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆయన తర్వాత సినిమాల లిస్ట్ చూసి బాక్సాఫీస్ వద్ద సంచలనం ఖాయ మని అంటున్నారు. 'హనుమాన్'తో బ్లాక్‌బస్టర్‌ను సొంతం చేసుకున్న ప్రశాంత్ వర్మ.. దాని సీక్వెల్ పనుల్లో బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. 'జై హనుమాన్' విడుదల తేదీ, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ గురించి వివరాలు పంచుకున్నారు. తన తర్వాత సినిమాల్లో బాలీవుడ్ స్టార్స్ కూడా నటిస్తారా అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానమిచ్చారు. ' ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ కోసం నేను కొందరు బాలీవుడ్ స్టార్స్‌ను కలిశాను. వారితో నా ఆలోచనలను పంచుకున్నాను. ఇందులో వారు కచ్చితంగా భాగమవుతారు. కాకపోతే కాస్త సమయం పడుతుంది. ఎందుకంటే ఈ సినిమాటిక్ యూనివర్స్ ఇంకా ప్రారంభదశలోనే ఉంది. 'జై హనుమాన్' పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 'హనుమాన్' రూ.100 కోట్లు మాత్రమే వసూలు చేసుంటే మేము దాని సీక్వెల్‌ను ఈపాటికి ఎప్పుడో విడుదల చేసేవాళ్లం. కానీ ఆ చిత్రం మా అంచనాలకు మించి కలెక్షన్లు సొంతం చేసుకుంది. దీంతో మా బాధ్యత కూడా పెరిగిందని అన్నారు.'జై హనుమాన్' కోసం ఎంతోమంది కష్టపడుతున్నారు. స్క్రిప్ట్ వర్క్ పనులు జరుగుతున్నాయి. మీ అంచనాలను అందుకునేలా సినిమా ఉంటుంది. అభిమానులు స్క్రీన్‌పై ఏ అంశాలనైతే చూడాలను కుంటున్నారో వాటిని మేము కచ్చితంగా చూపిస్తాం. నటీనటుల ఎంపిక కూడా దాదాపు పూర్తయింది. 'హనుమాన్' సమయంలో మొదట షూటింగ్ చేసి తర్వాత వీఎఫ్ఎ క్స్ పనులు ప్రారంభించాం. కానీ, దీని సీక్వెల్‌కు మాత్రం వీఎఫ్ఎక్స్ పనులు ముందే సిద్ధం చేస్తున్నాం. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఎక్కువ సమయం పట్టవు. జై హనుమాన్' కంటే ముందు 'అధీరా' వస్తుంది. దీనితో పాటు మరో రెండు సినిమాలకు కూడా పనిచేస్తున్నాం. ఇతర దర్శకులు కూడా వీటి కోసం వర్క్ చేస్తున్నారు. ఈ నెలలో దీని షూటింగ్ ప్రారంభించే అవకాశముంది. ప్రతి సంవత్సరం కనీసం ఒకటి, రెండు సినిమాలు విడుదల చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని అన్నారు. ప్రశాంత్ వర్మ లైనప్‌లో తాజాగా మోక్షజ్ఞ సినిమా చేరిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు ఎప్పుడు పంచుకుంటారా అని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.

# మత్తు వదలరా-2 ప్రచారంలో టీమ్

శ్రీసింహా హీరోగా దర్శకుడు రితేశ్ రానా తెరకెక్కించిన చిత్రం 'మత్తు వదలరా 2'. ఇందులో ఫరియా అబ్దుల్లా, సత్య కీలక పాత్రలు పోషించారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ప్రచారం కోసం 'మత్తు వదలరా 2' టీమ్ తాజాగా రాజమౌళిని కలిసింది. రాజమౌళిని 'మత్తువదలరా' టీమ్ 'ఎస్ఎస్ఎంబీ29' అప్‌డేట్ అడగ్గా.. ఆయన ఫన్నీగా స్పందించారు. ఆస్కార్ అవార్డు విజేత ఎమ్.ఎమ్ కీరవాణి తనయుడు శ్రీ సింహా, కమెడియన్ సత్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మత్తు వదలరా 2'. బ్లాక్ బస్టర్ మూవీ 'మత్తు వదలరా'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రానికి రితేశ్ రానా దర్శకత్వం వహిస్తున్నాడు. క్రైం కామెడీ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాలో జాతి రత్నాలు ఫేం ఫరియా అబ్దుల్లా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాను సెప్టెంబర్ 13న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడటంతో వరుస ప్రమోషన్స్ చేస్తున్నారు. అయితే ఈ సినిమాకు సరిగ్గా ప్రమోషన్స్ అవ్వట్లే అని క్రియేటివ్‌గా ఒక వీడియోను వదిలింది చిత్రయూనిట్. అయితే ఈ వీడియోలో మత్తు వదలరా 2 ప్రమోషన్స్‌తో పాటు మహేశ్ – రాజమౌళి కాంబోలో వచ్చే సినిమాపై కూడా హింట్ ఇచ్చారు.




# దేవర ట్రైలర్‌పై అభిమానుల పెదవివిరుపు

### - ఆచార్యలో సీన్స్ రిపీట్ అంటూ..పోస్ట్‌లు




ఎంతో మంది అభిమానులు చాలాకాలంగా ఎదురు చూసిన జూ.ఎన్టీఆర్ దేవర సినిమా ట్రైలర్ మంగళవారం రిలీజైంది. అయితే సినిమా కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్న ప్రజలకు ఈ ట్రైలర్ బాగా నిరుత్సాహ పర్చింది. దీంతో కొరటాల శివ కేజీఎఫ్ పార్మాట్ లో ఈ సినిమా తీద్దామనుకున్నాడు.. కానీ అది ఆచార్యలానే అయిందనిపిస్తోందంటూ మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. గతంలో ఆచార్య సినిమా లోని సన్నివేశాలను, దేవర ట్రైలర్‌లోని సన్నివేశాలను కంపేర్ చేస్తూ మరీ ట్రోలింగ్ చెయడం విశేషం. అయితే.. ఆచార్య సినిమా అనంతరం దర్శకుడు కొరటాల శివ అల్లు అర్జున్‌తో ఓ సినిమా చెయాల్సి ఉంది. ఆ సినిమాను తొలుత ఎనౌన్స్ చేశారు కూడా. అయితే అనూహ్యంగా ఆ సినిమా క్యాన్సిల్ అవటం.. సడెన్‌గా ఎన్టీఆర్‌తో కొరటాల శివ సినిమా ఫిక్స్ అవటం వెంటనే జరిగిపోయింది. ఆచార్య సినిమా ఫలితం, దాని తదనంతరం చిరంజీవి చేసిన కొన్ని కామెంట్స్.. కొరటాల ఇమేజ్‌ను కంప్లీట్‌గా దెబ్బతీసిన పరిస్థితి కనిపించింది. ఈ క్రమంలో కొరటాల శివ తానేంటో మరలా నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్టీఆర్ కొరటాల శివపై నమ్మకంతో దేవర చేసే అవకాశం ఇచ్చినపుడు.. అభిమానుల నుంచి రకరకాల అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. గత ఏడాది కాలంగా దేవర సినిమా చిత్రీకరణ జరగటం.. ఈ సినిమా ఓపెనింగ్ మొదలు.. కాస్టింగ్ సెలెక్షన్.. రెండు పార్టులుగా సినిమాను ప్రకటించటం.. ఇలా నిదానంగా దేవరపై హైప్ క్రియేట్ అయిందనుకున్న క్రమంలో ట్రైలర్ రిలీజ్ అయి దేవరపై ఉన్న పాజిటివ్ బజ్‌ను కాస్త డిస్టర్బ్ చేసినట్లు కన్పిస్తోంది. కొరటాల మాత్రం రెగ్యులర్ కమర్షియల్ సినిమా తరహాలోనే దేవర సినిమాను, ఎన్టీఆర్ పాత్రను డిజైన్ చేయటం బాలేదంటూ సోషల్ మీడియాలో పోస్టులు షేర్ చేస్తున్నారు. కొంతమంది ట్రైలర్‌పై తీవ్ర స్థాయిలో మండి పడుతూ ఇది మరో బచ్చన్ అవుతుందంటూ వీడియోలు చేసి యూ ట్యూబ్‌లో పెడుతున్నారు. అంతేకాదు.. దేవరట్రైలర్ చూశాక, నిర్మాణ విలువలు భారీగా ఉన్నా.. కంటెంట్ ఏమాత్రం ఆసక్తికరంగా లేదని.. ఎన్టీఆర్ కొరటాలకు ఛాన్స్ ఇచ్చి తప్పు చేశాడా అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు.

# విడాకులపై జయం రవి ఏకపక్ష ప్రకటన

### - విషయం తెలిసి షాక్ అయిన భార్య ఆర్తి




భార్యతో విడాకులు తీసుకుంటున్నట్లు జయం రవి ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై రవి భార్య ఆర్తి సంచలన ఆరోపణలు చేశారు. తనకు తెలియకుండానే విడాకుల ప్రకటన చేశారని ఆరోపించారు. బహిరంగ ప్రకటన చూసి తాను దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. ఈమేరకు సోషల్ మీడియాలో ఓ నోట్ విడుదల చేశారు. నాకు తెలియకుండానే నా అనుమతి తీసుకోకుండానే విడాకుల గురించి బహిరంగంగా ప్రకటించారు. ఈ విషయం తెలిసి ఎంతో బాధపడ్డాను. 18 ఏళ్లుగా మేము కలిసి ఉంటున్నాం. అయినా ఇలాంటి ముఖ్యమైన విషయాన్ని నా అనుమతి తీసుకోకుండా ప్రకటించడం నన్ను బాధించింది. కొంతకాలంగా మా మధ్య వచ్చిన విభేదాలను పరిష్కరించుకోవాలని ఎన్నోసార్లు ప్రయత్నించాను. నా భర్తతో నేరుగా మాట్లాడే అవకాశం కోసం ఇప్పటికీ ప్రయత్నిస్తూనే ఉన్నా. దురదృష్టవశాత్తూ నాకు ఆ అవకాశం దక్కలేదు 'ఈ ప్రకటనతో నేను, నా పిల్లలు షాకయ్యాం. ఇది పూర్తిగా ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం. దీనివల్ల మాకు ఏమాత్రం మంచి జరగదు. బాధ కలిగినప్పటికీ నేను గౌరవంగా ఉండాలని భావిస్తున్నా. అందుకే పబ్లిక్‌గా కామెంట్ చేయడం లేదు. అన్యాయంగా నాపై నిందలు వేసి.. నన్ను తప్పుగా చూపిస్తున్న వార్తలు భరించడం కష్టంగా ఉంది. ఒక తల్లిగా, నా మొదటి ప్రాధాన్యం ఎప్పుడూ నా పిల్లల శ్రేయస్సే. ఈ వార్త వారిపై ప్రభావాన్ని చూపుతుందనే విషయం నాకు బాధ కలిగిస్తోంది. కాలం అన్నిటికీ సమాధానం చెబుతుందని నేను నమ్ముతున్నా. ఇన్ని రోజులుగా మాకు మద్దతు ఇచ్చిన ప్రెస్, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మీ ప్రేమే మాకు బలం. మా గోప్యతకు ఎలాంటి భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా' అని ఆర్తి పేర్కొన్నారు.

# సోషల్ మీడియా జర్నలిస్ట్ కావాలని ఉంది: ఉపాసన

స్టార్ హీరో రామ్‌చరణ్ సతీమణి ఉపాసన ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. సినిమాలపై, సామాజిక అంశాలపై తన అభిప్రాయాన్ని పంచుకుంటుంటారు. అలానే వారి ఫొటోలను కూడా ఎప్పటికప్పుడు షేర్ చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతుంటారు. తాజాగా ఉపాసన ఓ సిరీస్‌కు రివ్యూ ఇచ్చారు. అనన్య పాండే ప్రధానపాత్రలో నటించిన 'కాల్ మీ బే' సిరీస్ తనకు నచ్చిందని పేర్కొన్నారు. ఈ సిరీస్ పోస్టర్‌ను పంచుకున్న ఉపాసన.. ఇది చూశాక తనకు కూడా సోషల్ మీడియా జర్నలిస్ట్ కావాలనే కోరిక కలిగిందంటూ టీమ్‌ను ప్రశంసించారు. ఆ లక్ష్యంతోనే పని చేస్తున్నా.. అప్‌కమింగ్ సినిమాల వివరాలు పంచుకున్న ప్రశాంత్ వర్మ అనన్య పాండే నటించిన ఈ సిరీస్‌పై సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. సారా అలీఖాన్, అలియా, నేహా దుఫియా వారి ఇన్‌స్టాలో ఈ సిరీస్‌పై పోస్ట్‌లు పెట్టారు. ఇలాంటి సిరీస్‌లో నటించినందుకు అనన్యను ప్రశంసిస్తు న్నారు. 'నిన్ను చూస్తుంటే గర్వంగా' ఉందని పేర్కొంటున్నారు. 'లైగర్' చిత్రంతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన అనన్యకు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. ఆ సినిమా విజయం సాధించనప్పటికీ ఆమె నటనకు మంచి మార్కులే పడ్డాయి. కొన్ని సంవత్సరాలుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆమెకు 'కాల్ మీ బే' సక్సెస్‌ను ఇచ్చింది. ప్రస్తుతం ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. కొల్లిన్ డి కున్హా దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ఓ ధనిక మహిళ చుట్టూ తిరుగుతు ంటుంది. ధనవంతురాలైన ఓ మహిళ తన సంపదను కోల్పోయిన తర్వాత ఆమె జీవితం ఎలాంటి మలుపు తిరిగింది అనే అంశాన్ని ఇందులో చూపించారు. భర్త విడిచివెళ్లాక ఆమె ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొందో ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. ఇందులో ధనికురాలిగా అనన్య నటన ఆకట్టుకుంది.



# నయనతార అనుకుని స్నేహని తీసుకున్నాం : 'గోట్' దర్శకుడు



దళపతి విజయ్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' . ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహించగా.. ప్రశాంత్, వైభవ్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రం విడుదలైన విషయం తెలిసిందే. విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తుండటం ఇదే లాస్ట్ మూవీ అని ప్రచారం జరగడంతో అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఈ సినిమా చూడటం కోసం థియేటర్లకి పోటెత్తున్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా దర్శకుడు మాట్లాడుతూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ఈ సినిమాలో విజయ్ సరసన హీరోయిన్‌గా మొదట నయనతారని అనుకున్నామని తెలిపాడు. అయితే నయన్ ఆ టైంలో వేరే ప్రాజెక్టులతో బిజీగా ఉండడం వల్ల ఇది సాధ్యపడలేదని తెలిపారు. దీంతో నయన్ ప్లేస్‌లో స్నేహని తీసుకున్నట్లు వెంకట్ ప్రభు వెల్లడించాడు. అయితే ఈ సినిమా విడుదలైన అనంతరం సినిమాను చూసి తనకు ఫోన్ చేసినట్లు స్నేహ తప్ప మరెవరూ ఆ క్యారెక్టర్‌ను అంత బాగా పోషించలేరని ప్రశంసించినట్టు వీపీ పేర్కొన్నాడు.ఇక గోట్ కలెక్షన్స్ విషయానికి వస్తే.. మొదటిరోజు ప్రపంచవ్యాప్తంగా రికార్డు కలెక్షన్లు సాధించింది ఈ చిత్రం. కేవలం అడ్వాన్స్ రూపంలోనే హాఫ్ సెంచరీ మార్క్ టచ్ చేసిన ఈ చిత్రం తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా కలిపి రూ.126 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో రజనీ కాంత్ తర్వాత తొలిరోజు వంద కోట్లు కొల్లగొట్టిన హీరోగా విజయ్ మరోసారి రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు ఈ రికార్డు కబాలి, రోబో 2తో పాటు లియో సినిమాల మీదా ఉంది. ప్రస్తుతం గోట్ చిత్రం రూ.288 కోట్ల వసూళ్లను సాధించి దూసుకుపోతుంది.